క్లుప్తంగా

కొనసాగుతున్న పంటల సర్వే



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

రామడుగు: మండలంలోని పలు గ్రామాల్లో వడగండ్ల వర్షంతో నష్టపోయిన పంటలను వ్యవసాయాధికారులు ఆదివారం సర్వేచేశారు. 442 మంది రైతులకు చెందిన 329 ఎకరాల్లో పంటల నష్టం వివరాలు సేకరించినట్లు ఏవో సంజీవరెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు మండలంలో 3,423 మంది రైతులకు చెందిన 4,514 ఎకరాల్లో పంట నష్టం వివరాలను వ్యవసాయాధికారులు నమోదుచేసినట్లు ఆయన తెలిపారు. ఇంకా ఎవరైనా రైతులు తమ పంటలను నమోదు చేయకపోతే వ్యవసాయాధికారులు తెలియజేయాలని సూచించారు.

బీఎస్పీ సభకు తరలిరావాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సైదాపూర్/జమ్మికుంట: మే 7న హైదరాబాద్‌లో నిర్వహించే తెలంగాణ భరోసా భారీ బహిరంగసభకు మండలం నుంచి అధికసంఖ్యలో బహుజనులు కదలిరావాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు జేరిపోతుల రాజు ఆదివారం తెలిపారు. ఈ సభకు బీఎస్పీ అధినేత్రి మాయావతి హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని కళాశాల మైదానంలో బీఎస్పీ తెలంగాణ భరోసా సభ పోస్టర్‌ను హుజురాబాద్ నియోజవర్గ ఇన్‌చార్జి మారపల్లి మొగిలయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మేటి సమ్మిరెడ్డి, బీఎస్పీ నార్త్ జోన్ మహిళ కన్వీనర్ శిరీష, ప్రభుదాస్, కనుకం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నియామకం



నియామకపత్రాన్ని అందిస్తున్న అంజిగౌడ్

ఇల్లందకుంట: సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాగిరి అంజిగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్రకమిటీ సమావేశంలో ఇల్లందకుంటకు చెందిన సమ్మెట ప్రవీణ్‌గౌడ్‌ను జిల్లా యూత్ అధ్యక్షుడిగా నియమించి నియామకపత్రం అందించారు ఈ సందర్భంగా ప్రవీణ్‌గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. సంఘం బలోపేతానికి, గౌడకులస్తుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు.

మన్‌కీబాత్ వీక్షించిన గ్రామస్తులు

మానకొండూర్‌రూరల్/శంకరపట్నం: మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్‌లో, శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామంలో, ఆదివారం టీవీలో ప్రసారమైన ప్రధాని మోదీ మన్‌కీబాత్ వందో ఏపిసోడ్ కార్యక్రమాన్ని గ్రామస్తులు వీక్షించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ బీజేపీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుంక ఉదయ్, శ్రీకాంత్, మహేశ్, రమేశ్, కిరణ్, క్రిష్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కొండాల్, రంజిత్, కుమార్, సంజీవ్ ఉన్నారు.



పోచమ్మ బోనాలు

గన్నేరువరం: మండలకేంద్రం గన్నేరువరంలో మాల కులస్తుల ఆధ్వర్యంలో గునుకులకొండాపూర్‌లో గ్రామస్తులు ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పోచమ్మ బోనాలు, దప్పుచప్పులతో గ్రామవీధుల గుండా ఆలయానికి వెళ్లి నైవేద్యం సమిర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం



చొప్పదండి: పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం బ్రహ్మంగారి ఆరాధనోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామివారికి పంచామృతాభిషేకం చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. రాత్రి భజన కార్యక్రమం నిర్వహించారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో ఆదివారం వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు విశ్వబ్రాహ్మణులు జరిపించారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మేంద్ర స్వామికి అభిషేకం, అలంకరణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు సదానందచారి, ఉకంటి మధు, కృష్ణ, సర్పంచ్ వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.



కేశవపట్నంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాల్లో విశ్వబ్రాహ్మణులు

వాసవీమాత జయంతి

చొప్పదండి: పట్టణంలోని వాసవీమాత ఆలయంలో ఆదివారం వాసవీ మాత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి లక్ష వస్త్రసమర్పణ, ప్రత్యేక అలంకరణ, అన్నదానం నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘం, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మీకాంతం, రాజు, జితేందర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

తుప్పపడుతున్నాయ్

- మూన్నాళ్ల ముచ్చటగా ఓపెన్ జిమ్
- ఆసక్తి చూపని ప్రజలు ...
- విద్యార్థులకు ఆట వస్తువులుగా పరికరాలు
- నిర్వహణ లేక పరికరాలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



వ్యాయామశాలలో చోరీకి గురైన పరికరాలు

ఇల్లందకుంట: యువతతో పాటు సామాన్యులకు వ్యాయామంపై అవగాహన కల్పించేందుకు శ్యాంప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ 2017–18 నిధులతో మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో లక్షలు వెచ్చించి ఓపెన్ జిమ్ ఏర్పాటుచేసి నాలుగేళ్లుగా వాటి నిర్వహణ సరిగా లేక ప్రతీచోట పరికరాలు తుప్పుబట్టి నిరుపయోగంగా దర్శనిమిస్తున్నాయి. దీంతోవాటి పనితీరు మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. జిమ్‌కు వెళ్లి రూ.వేలల్లో ఖర్చుపెట్టే ఔత్సాహికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఓపెన్ జిమ్‌ల వద్ద సరైన సదుపాయాలు ఏర్పాటుచేయకపోవడంతో వ్యాయామం చేసేందుకు ప్రజలు అంతగా ఆసక్తిచూపలేకపోతున్నారు. కానీ పాఠశాలలో విద్యార్థులకు మాత్రం ఉదయం, భోజన విరామ సమయంలో విద్యార్థులకు ఆటవిడుపు వస్తువులుగా మారాయి.

నిర్వహణ బాధ్యత ఎవరిది?

భారీ ఖర్చుతో గ్రామాల్లో అట్టహాసంగా ఓపెన్‌జిమ్ ప్రారంభించిన వాటి నిర్వహణ బాధ్యత ఎవరిది అనేది ప్రశ్నార్థకంగా మారింది. స్థానిక సర్పంచ్‌కు గాని ఏ ఒక్క అధికారికి కానీ బాధ్యతలు అప్పగించకపోవడం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు. వాటి నిర్వహనకు ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంతో సరైన పర్యవేక్షణ లేక మరమ్మతులకు నోచుకోలేక పట్టించుకునేవారు లేక పరికరాలు శిథిలావస్థకు చేరాయని వాకర్స్ మండిపడుతున్నారు.

రక్షణ లేక చోరీకి గురైన పరికరాలు

ఇల్లందకుంట మండలకేంద్రంలోని జెడ్పీహైస్కూల్‌లో విలువైన ఓపెన్ జిమ్ పరికరాలకు రక్షణ లేక కొన్ని చోరీకి గురికాగా, మరికొన్ని పాడైపోయాయి. జిమ్ ఏర్పాటు చేయడానికి అనువైన స్థలం లేకపోవడంతో ఆయా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు, విశాలమైన మైదానాలు గుర్తించి వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేశారు. కానీవాటికి సరైన రక్షణ ఏర్పాటుచేయడం మరిచారు. అవి ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ పరికరాలు తుప్పుపట్టాయి. వాటిని పర్యవేక్షించే వారులేక, మైనర్ రిపేర్‌లు కూడా చేయక అస్తవ్యస్తంగా పడి ఉన్నాయి. అక్కడక్కడ పరికరాలు చోరీకి గురవుతున్న ఎవరికి వారే యమునాతీరే అనే రీతిలో అటు పాలకులు ఇటు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం విశేషం.

గ్రామానికి దూరంగా...



నాలుగేళ్ల కిందట ఓపెన్ జిమ్ ఏర్పాటుచేశారు. గ్రామంలో అనువైన స్థలం లేకపోవడంతో గ్రామానికి దూరంగా ఉన్న స్కూల్ గ్రౌండ్‌లో జిమ్ ఏర్పాటుచేశారు. ఉదయం పూట అక్కడకు వెళ్లడానికి సరైన వసతులు లేకపోవడంతో ఇబ్బందిగా ఉంది. పొలాల మధ్యలో ఉండడంతో విష పురుగులు వచ్చే ప్రమాదం ఉంది. అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించాలి.

– కందడి శ్రీనివాస్‌రెడ్డి, గడ్డివానిపల్లి

పట్టించుకునేవారేరి?



లక్షలు వెచ్చించి గ్రామీణ యువత కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటుచేశారు. కానీ జిమ్ పరికరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా అని పట్టించుకునేవారు లేరు. సర్పంచ్ లేదా కార్యదర్శికి బాధ్యత అప్పగించాలి. రక్షణ లేక సగానికి పైగా పరికరాలు దొంగలు ఎత్తుకెళ్లారు. లేని వాటిస్థలంలో కొత్తవి బిగించి మిగతా వాటికి వెంటనే మరమతులు చేయించి అందుబాటులోకి తేవాలి.

– కనుమల్ల సంపత్, ఇల్లందకుంట

మండలం ఏర్పాటు చేయాలని నిరాహార దీక్ష



నిరాహార దీక్ష చేస్తున్న గ్రామస్తులు

గంగాధర: మండలంలోని గర్శకుర్తి గ్రామాన్ని మండలకేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిరాహార దీక్ష ప్రారంభించారు. సీఎం కేసీఆర్ కరీంనగర్ ఎంపీగా పోటీచేసినప్పుడు ఎన్నికల ప్రచారంలో గర్శకుర్తి గ్రామాన్ని మండలం చేస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. దాదాపు 12 గ్రామాలకు సౌలభ్యంగా ఉండే గర్శకుర్తిని మండలంగా ప్రకటించాలని సాధన సమితి సభ్యులు డిమాండ్ చేశారు. 1982 నుంచి గ్రామాన్ని మండలకేంద్రంగా ప్రకటించాలని ఆందోళన చేస్తున్నామని రాజకీయ నాయకులు ఎన్నికలముందు హామీలు ఇస్తూ తర్వాత పట్టించుకోవడం లేదని విమర్శించారు. మండలం ప్రకటించే వరకు ఉద్యమిస్తామన్నారు. నిరాహార దీక్షలో మండల సాధన సమితి నాయకులు గడ్డం నారాయణ, అలువాల శ్రీనివాస్, పొత్తూరి సురేశ్, కల్వకోట శ్రీనివాసరావు, కమటం రాజమల్లయ్య, రమేశ్, మల్లయ్య, లింగంపల్లి రవి, నల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన చిడతల రామాయణం



సన్నివేశంలో పాల్గొన్న కళాకారులు

మానకొండూర్: మండలంలోని ఖాదర్‌గూడెం గ్రామంలో చిడతల రామాయణం నాలుగు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. కళాకారుల వేషధారణలతో పాటు కళాకారులు ఆలపించిన గేయాలు, పలు రకాల సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ హాజరై మాట్లాడారు. అంతరించి పోతున్న కళలను నేటితరానికి తెలిసేలా రామాయణ, మహాభారత యక్షగాన, ఇతిహాసాలను నేటియువతకు సాంస్కృతిక విలువలు తెలియజేస్తున్న కళాకారులకు ప్రశంస పత్రాలు అందించారు. కార్యక్రమంలో పంతులు బోళ్ల కొమురన్న, కళాకారులు పాల్గొన్నారు.

పెరిక సంఘం నూతన భవనానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న పెరిక సంఘం నాయకులు

తిమ్మాపూర్: మండలకేంద్రంలోని పెరిక సంఘం నూతన భవనానికి ఆదివారం భూమిపూజ చేశారు. స్థల సేకరణ భవన నిర్మాణనికి కృషిచేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ దుంద్ర నీలమ్మకు పెరిక సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు రాజయ్యయాదవ్, ఉపసర్పంచ్ కేతిరెడ్డి తిరుపతిరెడ్డి, మాతంగి లక్ష్మణ్, శంకర్, రవి, సంఘం నాయకులు మాదన రాజేందర్, మాదన వీరయ్య, పోతురాజు దేవేందర్, దుండె సతీశ్, మాదన సత్తయ్య, వీరశేఖర్, మోహన్, మీస రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో నూతన భవనం నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు ఆదివారం భూమిపూజ చేశారు. జమ్మికుంటలో శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల ఏర్పాటుచేసి 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా స్వర్ణ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో పాఠశాలలో చదువుకున్న పూర్వవిద్యార్థులు విరాళం అందించి నూతన భవనం నిర్మాణం చేపడుతున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రబంధకారిని అధ్యక్షుడు ముక్క రాజేశ్వరయ్య, చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చొక్కరావు, సాంబయ్య, కాంటరవీందర్, తెల్ల రాజమౌళి, అవాల రాజిరెడ్డి, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, గుండా తిరుపతయ్య, దిడ్డిరాము, పాతకాల రమేశ్, రావికంటి శీలకంఠం, మామిడి ఐలయ్య, బాదం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

'జూనియర్'లను రెగ్యులర్ చేయాలి



సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు

చొప్పదండి: నాలుగేళ్ల సర్వీస్ నిండిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని భూపాలపట్నం ఉపసర్పంచ్ బైరగోని కిట్టుగౌడ్ డిమాండ్ చేశారు. మండల పరిషత్ ఎదుట శాంతియుత నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఆయన మద్దతు తెలిపారు. జీవో 26 ప్రకారం రెగ్యులర్ చేయాలని, పంచాయతీ కార్యదర్శుల సమ్మెతో గ్రామాల్లో సమస్యలు పెరుగుతాయని, ప్రభుత్వం స్పందించకుంటే పంచాయతీలకు తాళాలు వేసి ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



హుజూరాబాద్‌రూరల్: సీఎం కేసీఆర్‌కు కాంట్రాక్టు అధ్యాపకుల కుటుంబాలు జీవింతాంతం రుణపడి ఉంటాయనీ కాంట్రాక్ట్ అధ్యాపకుల జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో కాంట్రాక్ట్ అధ్యాపకుల అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్, ఐటీ శాఖమంత్రి కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం క్రమబద్ధీకరించారని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపా రు. కార్యక్రమంలో నాయకులు రవి, రాజన్న, మ హేశ్, రవి, మల్లారెడ్డి, శ్రీనివాస్, మహేందర్‌రావు, శ్రీధర్ ప్రేమకుమార్, రజిత, శ్రీలత, వెంకట ముత్యం, మల్లేశ్, రాజు, చరణ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు విషయంలో అధికారుల కొర్రీలు



అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలుపుతున్న దళితబంధు లబ్ధిదారులు

హుజూరాబాద్‌రూరల్: నియోజకవర్గంలో దళితబంధు మంజూరు విషయంలో అధికారులు కొర్రీలు పె డుతూ లబ్ధిదారులను ఇబ్బందుల పాలుచేస్తున్నార ని న్యాయవాది, దళితబంధు సమన్వయ కమిటీ చై ర్మన్ కొత్తూరు రమేశ్ అన్నారు. ఆదివారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళితబంధు పథకం పొందని వారితో కలిసి అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించి మాట్లాడారు. రేషన్‌కార్డు లేదనే నిబంధన, ఇతర కారణాలతో దళితబంధు పథకం రానివారు తీవ్ర ఇబ్బందులకు గు రవుతున్నారన్నారు. సుమారు 1000 మందికి దళితబంధు ఇవ్వడం లేదన్నారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ అంబేడ్కర్ చౌరస్తా నుంచి వీణవంక మీదుగా కరీంనగర్ వరకు దళితబంధు రానివారితో పాదయాత్రతో బయలుదేరి వారిని కలుస్తామన్నా రు. కార్యక్రమంలో దేవనూరు శ్రీనివాస్, ముద్దమల్ల విజయ్, పప్పు బిక్షపతి, రమా, మహేశ్, ఆంజనేయులు, రాజేశ్ చిరంజీవి, శంకర్, లక్ష్మి ప్రసాద్, రాజ్‌కుమార్ వెంకటమ్మ, అమృత, ప్రశాంత్ కుమా ర్, సంపత్, రణధీర్ స్వామి, సతీశ్ పాల్గొన్నారు.

ప్రారంభమైన మానసాదేవి వార్షికోత్సవాలు



కుంకుమా పూజల్లో పాల్గొన్న మహిళలు



శ్రీమానసా దేవి ఆలయాన్ని సందర్శించిన జడ్జిలు

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేటలో శ్రీమానసాదేవి ఆలయ వార్షికోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఐదు రోజులు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా మొదటిరోజు ఆలయ అర్చకులు మామిడాల నాగసాయి శర్మ ఆధ్వర్యంలో కుంకుమార్చన చేపట్టారు. కరీంనగర్ కోర్టు ప్రిన్సిపాల్ జూనియర్ జడ్జి శ్రీనిజ, అదనపు జూనియర్ సివిల్ జడ్జి హేమలత మానసాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వీరిని అలయకమిటీ గౌరవ అధ్యక్షుడు బద్దం నర్సింహారెడ్డి, చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, ఆలయ అర్చకులు సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఏలేటి స్వప్న, న్యాయవాదులు సాయిని మల్లేశం, లింగంపల్లి నాగరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్, భక్తులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

కరీంనగర్‌రూరల్: బొమ్మకల్ గ్రామంలో కరీంనగర్ సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్‌విండో చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అ'పూర్వ' విద్యార్థుల సమ్మేళనం



ఆకునూర్‌లో 1999- 2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు



గురువును సన్మానిస్తున్న 91-92 బ్యాచ్ విద్యార్థులు

తిమ్మాపూర్: మానకొండూరు మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1991–92వ బ్యాచ్ పదోతరగతి పూర్వవిద్యార్థులు ఆదివారం అలుగునూర్‌లోని ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో చదివిన విద్యార్థులంతా ఒకే వేదికను పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సంతోషంగా గడిపారు. మృతిచెందిన ఉపాధ్యాయులు, స్నేహితుల ఆత్మకుశాంతి కలగాలని మౌనం పాటించారు. సాయంత్రంవరకు ఉత్సాహంగా గడిపారు. మోదంపల్లి గణేశ్, ఆకుల మధు, మద్ది రమేశ్, బుర్ర సత్యం, బైరిశెట్టి కిరణ్ ఉపాధ్యాయులు పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు

ఆకునూర్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సైదాపూర్: మండలంలోని ఆకునూర్‌లో 1999–2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆకునూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పాఠశాలలో చదివిన పూర్వవిద్యార్థులు ఉద్యోగాలు, వ్యాపారాలు, స్వయం ఉపాధి వృత్తుల్లో స్వదేశం, విదేశాల్లో స్థిరపడ్డవారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసుకున్న వేదికలో కలుసుకున్నారు.చిన్నప్పటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆనందంతో ఆత్మీయ ఆలింగనాలతో చిన్నాటి, ప్రస్తుత పరిస్థితులను ఒకరికొకరు మాట్లాడుకుంటూ, సంతోషంగా గడిపారు. పూర్వవిద్యార్థుల్లో మృతులకు మౌనం పాటించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో కొడగండ్ల ఎస్సై లక్కర్స్ కొమురెల్లి, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



1992-93 బ్యాచ్ విద్యార్థులు

ఇల్లందకుంట: మూడు, నాలుగు దశాబ్దాల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులంతా ఆదివారం ఒక్కచోట కలుసుకున్నారు. ఈ సందర్భంగా చదువుకున్న రోజుల్లో గడిపిన తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఇల్లందకుంట జెడ్పీపాఠశాలలో 1992–93, 1985–86 పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు వేర్వేరుగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందం వ్యక్తం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపి ఆటపాటల్లో మునిగితేలారు. అనంతరం గురువులు సుఖదేవ్, పవన్ కుమార్, రమేశ్‌బాబు, దేవేందర్‌రెడ్డి, రామాచారి, విద్యాసాగర్‌రెడ్డికి పాదాభివందనం చేసి శాలువాతో సన్మానించి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ సురంజన్, పైడిపల్లి ఆంజనేయులు పైడిపల్లి భీమన్న, చంద్రమోహన్, కొడారి కుమారస్వామి, ఎనగంటి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రావుల ఎల్లయ్య, రావుల రాజేషం, సుమారు 150 మంది పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.